టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, ఎంపీడీవో

కులకచర్ల, ఫిబ్రవరి 24 : మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణను గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జడ్పీటీసీ రాందాస్‌నాయక్ అన్నారు. శనివారం అల్లాపూర్‌లో సయోధ్య కృతి ట్రైనింగ్ ప్రొడక్షన్ సెంటర్ ఆధ్వర్యంలో నాబార్డ్ ఎంబ్రాయిడరీ టైలరింగ్‌పై 15 రోజుల పాటు 25 మంది మహిళలకు శిక్షణను ఇచ్చేందుకు కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజన మహిళలకు అందుబాటులో ఉండేందుకు స్వచ్ఛంద సంస్థ ఈ కేంద్రాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, సయోధ్య ఎన్‌జీవో డైరెక్టర్ మృదుల, పంచాయతీ కార్యదర్శి మోమీనాబేగం, మాజీ సర్పంచ్ శివబాలునాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

ధ్యానంపై అవగాహన కల్పిస్తున్న పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ సభ్యుడు

వికారాబాద్, ఫిబ్రవరి 24 : నిత్యం ధ్యానం చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి, ధ్యాన ప్రచారకర్త నవీన్ అన్నారు. శనివారం మండలంలోని గొట్టిముక్కల, ద్యాచారం గ్రామాల్లో ధ్యానం చేస్తే కలిగే ప్రయోజనాలపై గ్రామస్తులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ధ్యానం ఎలా చేయాలో వివరించారు. కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు బాలకృష్ణారెడ్డి, బాబు, చెన్నయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా ధ్యాన ప్రచారం

పరిగి టౌన్ : మండల పరిధిలోని రుక్కుంపల్లి, బర్కత్‌పల్లి, నస్కల్ గ్రామాల్లో శనివారం ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి, ప్రచారకర్త నవీన్ విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. ధ్యానం చేస్తే ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందుతుందన్నారు. ధ్యానం ఎలా చేయాలో వివరించారు.



ఎన్కేపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

■ తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ■ పల్లెల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

యాలాల, ఫిబ్రవరి 24: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో రూ.కోటి విలువ చేసే పలు అభివృద్ధి పనులను ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రహదారులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశంతో పల్లెల ప్రగతికి సత్వరమే నిధులను ప్రభుత్వం అందించడంతో పాటు పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఎంపీడీవో పుష్పలీల, ఎంపీవో యాదయ్య, సీనియర్ నాయకులు బీమయ్య, జిల్లా కో-ఆప్షన్ అధ్యక్షుడు అక్బర్ బాబా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిట్టకోడూర్‌లో పల్లకీసేవ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

వైభవంగా మాణిక్యప్రభు పల్లకీసేవ

పరిగి, ఫిబ్రవరి 24 : మండల పరిధిలోని మిట్టకోడూర్‌లో వెలసిన మాణిక్యప్రభు జయంత్యుత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం స్వామి వారి పల్లకీ సేవను వైభవంగా నిర్వహించారు. ఆలయం నుంచి ప్రారంభమై గ్రామంలోని ప్రధాన వీధులగుండా పల్లకీసేవ ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా భజన భక్త బృందం సభ్యులు ఆధ్యాత్మిక గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం గంగాస్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయణం, మునిరంగస్వామి వీధి నాటకాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల్లో గ్రామస్తులతోపాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తీసుకురావొద్దు

నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్

బషీరాబాద్, ఫిబ్రవరి 24 : సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఇసుకను అక్రమంగా తీసుకురావొద్దని బషీరాబాద్ తహసీల్దార్, మైల్వార్ గ్రామ ప్రత్యేక అధికారి వెంకటేశ్ సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. మండల పరిధిలోని మైల్వార్ గ్రామాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మించేందుకు తీసుకొచ్చిన మెటీరియల్‌ను పరిశీలించారు. సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఇసుకను అక్రమంగా తీసుకురావొద్దని సూచించారు. అలాగే గురువారం రాత్రి ఇసుకను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించినట్లు పత్రికల్లో వార్తలు రావడంపై ఆరా తీశారు. పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ నర్సరీని, డంపింగ్ యార్డు, క్రిమిటోరియంను పరిశీలించారు. నర్సరీ నిర్వహణ సక్రమంగా లేకపోవడం, నర్సరీలో మొక్కలు ఏపుగా పెరుగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డులో చెత్త వేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కార్యదర్శికి సూచించారు. ఆయన వెంట ఆర్ఐ రాకేశ్ తదితరులు ఉన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే అవసరం

అతిథుల చేతుల మీదుగా బెల్టులు అందుకుంటున్న విద్యార్థి

వికారాబాద్, ఫిబ్రవరి 24 : పట్టణంలోని అగస్త్య విద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ తరపున మాస్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్‌ను శనివారం నిర్వహించారు. తైక్వాండోలో విద్యార్థుల నైపుణ్యం ఆధారంగా వారికి వివిధ రకాల బెల్టులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.గోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తైక్వాండో నేర్చుకోవడం ద్వారా ఆత్మరక్షణ స్వీయ క్రమశిక్షణ జీవితంలో అలవర్చుకోవచ్చున్నారు. కార్యక్రమంలో అగస్త్య విద్యాలయ డైరెక్టర్ కె.బుచ్చి రెడ్డి, కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

కాలయాపనకే కులగణన చట్టం

పరిగి టౌన్, ఫిబ్రవరి 24 : కాలయాపనకే రాష్ట్ర ప్రభుత్వం కులగణన చట్టం తెచ్చిందని దీంతో బీసీలకు ఒరిగేదేమిలేదని టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి జనగణన, కులగణన లేకుండా దేశవ్యాప్తంగా తెలంగాణలో ఆరుశాతం లేని వర్గాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లుగా 54 శాతం ఉన్న బీసీలకు ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం సమగ్రకుటుంబ సర్వే నిర్వహించకుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.

మంచినీటి సమస్యలుంటే ఫిర్యాదు చేయాలి

బషీరాబాద్, ఫిబ్రవరి 24 : గ్రామాల్లో మంచినీటి సమస్య ఉంటే తనకు లేదా మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఎంపీపీ కరుణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేసవి వస్తుండడంతో గ్రామాల్లో నీటి వినియోగం పెరుగుతుందని ఎక్కడ సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పశువులు నీళ్లు తాగేందుకు నీటి తొట్లలో నీటిని నింపి ఉంచాలన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఈశ్వరప్ప

పరిగి, ఫిబ్రవరి 24 : భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పరిగి నియోజకవర్గానికి చెందిన వెన్న ఈశ్వరప్పను నియమించారు. ఈ సందర్భంగా ఈశ్వరప్ప మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిలో నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఓబీసీ కులాల అభ్యున్నతికి, కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 24 : మండలంలోని కొత్తూరు 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీ నవీన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా కొత్తూరు, వడిచెర్ల, మహాంతిపూర్, జానకంపల్లి, ఎన్నెమీదితండా, లింగ్యానాయక్‌తండా, జీడిగడ్డతండా, హనుమాన్ నాయక్‌తండాలకు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

బండల ఎల్లమ్మ జాతరలో ఎడ్ల బండ్లతో ఊరేగింపు

కొడంగల్, ఫిబ్రవరి 24: పట్టణంలోని బండల ఎల్లమ్మ జాతర మహోత్సవంలో రైతులు ఎడ్ల బండ్ల ఊరేగింపుతో అమ్మవారిని దర్శించుకొన్నారు. శనివారం పట్టణం నుంచి బండల ఎల్లమ్మ ఆలయం వరకు రైతులు ఎడ్ల బండ్ల ఊరేగింపు చేపట్టారు. ఉత్సవంలో భాగంగా రెండో రోజు రైతులు ఎడ్ల బండ్లను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది పంటలు వచ్చే సమయంలో ఈ ఉత్సవం జరుగుతుందని భక్తులు తెలిపారు. ప్రతి ఏడాది ఇలాగే అమ్మవారిని దర్శించుకొంటామన్నారు.

అమ్మవారి ఆలయం చుట్టూ ఎడ్ల బండ్లతో రైతుల ప్రదక్షిణలు

కొడంగల్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

కొడంగల్, ఫిబ్రవరి 24: రెవెన్యూ సిబ్బందిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గిర్దావర్ శృతి శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది రాఘవేందర్, ప్రవీణ్‌కుమార్ కలిసి మండల పరిధిలోని అప్పాయిపల్లిలో సర్వే నంబర్ 19లో అసైన్డ్ భూమికి సంబంధించి ప్రభుత్వ అవసరాల నిమిత్తం కొందరు రైతులు అంగీకారం తెలిపారు. ఈ భూమిని చూసేందుకు వెళ్లిన రెవెన్యూ సిబ్బందిని గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అడ్డుకోవడంతో పాటు దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

నేడు శేరిగడ్డ తండాలో అగ్ని గుండం

ధారూరు, ఫిబ్రవరి 24: మండల పరిధిలోని శేరిగడ్డ తండాలో మాంకేశ్వరీ మాత బోనాలతో పాటు అగ్ని గుండం కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. అదివారం ఉదయం అగ్ని గుండం, బోనాలు కార్యక్రమాలు, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అరవిందరావు

పరిగి, ఫిబ్రవరి 24 : వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని పరిగి ఎంపీపీ కరణం అరవిందరావు, జడ్పీటీసీ బి.హరిప్రియ సూచించారు. వేసవిలో రాబోయే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు కార్యాచరణ ప్రణాళికపై శనివారం పరిగిలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాబోయే వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రధానంగా పైప్‌లైన్ లీకేజీలు, బోర్లలో నీటి మట్టం తగ్గితే ఫ్లషింగ్ చేయించడం, మరిన్ని పైపులు దించడం తదితర చేపట్టడానికి కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలని చెప్పారు. ఎక్కడ చిన్న ఇబ్బంది తలెత్తినా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి, వాటి పరిష్కారంపై దృష్టి నిలపాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సుబ్రహ్మణ్యం, ఎంపీవో దయానంద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

యాలాల, ఫిబ్రవరి 24: మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శనివారం పోలీసులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఎస్సై శంకర్ తెలిపిన వివరాలు... విశ్వనాథ్‌పూర్ వాగు నుంచి పగిడ్యాల్ గ్రామానికి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను కమాల్‌పూర్ గేటు సమీపంలో పట్టుకొని కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు చేసి వాహనాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

బొంరాస్‌పేట : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు. శుక్రవారం రాత్రి దుద్యాల మండలంలోని రోటిబండతండా నుంచి లగచెర్లకు ట్రాక్టర్‌లో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని డ్రైవరు పాత్లావత్ విజయ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పెద్దేముల్ : మండల పరిధిలోని రేగొండి గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం ట్రాక్టర్ ట్రాలీకి నంబర్ ప్లేట్ లేకుండా ఇసుకను ఆ ట్రాలీలో తరలిస్తుండగా పట్టుకున్నామని ఎస్సై గిరి తెలిపారు. ట్రాక్టర్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించి తదుపరి చర్యల కోసం తహసీల్దార్‌కు అప్పగించామని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కలపను తరలిస్తున్న వాహనాల పట్టివేత

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 24 : కలపను అక్రమంగా తరలిస్తున్న డీసీఎంను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు. శుక్రవారం రాత్రి డీసీఎంలో ఎలాంటి అనుమతులు లేకుండా కలపను అక్రమంగా బురాన్‌పూర్ నుంచి పరిగి వైపు వెళ్తుండగా బొంరాస్‌పేట సమీపంలోని పెట్రోల్ పంపు వద్ద పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవరు నసీర్ ఖాన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవూఫ్ తెలిపారు.

ధారూరు : అనుమతి లేకుండా కలపను అక్రమంగా తరలిస్తున్న లారీని శుక్రవారం ధారూరు పోలీసులు పట్టుకున్నారు. కోట్‌పల్లి చౌరస్తాలో తనిఖీ చేస్తుండగా తాండూరు నుంచి వస్తున్న అనుమతి లేకుండా తరలిస్తున్న లారీని సీజ్ చేశామని తెలిపారు. లారీ డ్రైవర్, గుల్బర్గా జిల్లా చించోలి మండలం దస్తాపూర్‌కు చెందిన అల్లాబక్షపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఓంకారేశ్వర స్వామి ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కులకచర్ల, ఫిబ్రవరి 24 : మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో నిర్వహించే ఓంకారేశ్వర స్వామి ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను శనివారం పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, చౌడాపూర్ మండల నాయకులు ఆవిష్కరించారు. ఈ నెల 7 నుంచి 9 వరకు నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని సమితి సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మఠం రాజశేఖర్, శివశంకర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కావలి చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్, విజయ్, జొల్లు చిన్న బుచ్చయ్య, వడ్డె చిన్నయ్య, బుచ్చయ్య, యాదయ్య, పుల్లప్ప, శివదర్శన్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పాంబండలో భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

కులకచర్ల: రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

కులకచర్ల, ఫిబ్రవరి 24 : మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని భక్తులు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు శివనామస్మరణతో గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హారయ్యారు. ఈ సందర్భంగా గిరిప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో పలువురిని సన్మానించారు. ప్రతి పౌర్ణమికి రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నర్సింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు, శివస్వాములు, శివభక్తులు పాల్గొన్నారు.

శివస్వాముల ప్రత్యేక పూజలు

కొడంగల్ : శివమాల దీక్ష చేపట్టిన భక్తులు స్థానిక మహాదేవుడి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన వడ్డే కిష్టప్ప శివస్వాములకు భిక్ష(అన్నదానం) ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజల్లో శివ స్వాములు పాల్గొని స్వామికి విశేష పూజలు నిర్వహించి దర్శించుకొన్నారు.

కొడంగల్: ప్రత్యేక పూజల్లో శివనామ స్మరణ చేస్తున్న శివస్వాములు

ఉన్నత చదువులతోనే మంచి గుర్తింపు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్, ఫిబ్రవరి 24: ఉన్నత చదువులతోనే సంఘంలో మంచి గుర్తింపు వస్తుందని మాజీ ఎమ్మెల్యే గుర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మహాత్మాజ్యోతీబాపూలే బీసీ గురుకుల పాఠశాల వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశలో కష్టపడి ఇష్టంగా చదువులను కొనసాగిస్తే భవిష్యత్తులో ఉత్తమ స్థానంలో ఆనందమయ జీవితాన్ని గడపవచ్చని సూచించారు. వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజలు నిర్వహించి ఆశీర్వాదాలను అందుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్‌బాబుతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిండ్రులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను పూజిస్తున్న విద్యార్థులు

సంత్ రవిదాస్‌కు ఘన నివాళి

ఆమనగల్లు, ఫిబ్రవరి 24: సంత్ శిరోమణిగా పేరుగాంచిన సంత్ రవిదాస్ జయంతి వేడుకలను పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జినుకుంట్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా హాజరయ్యారు. అనంతరం సంత్ రవిదాస్ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉప్పుల నర్సింహా మాట్లాడుతూ.. సంత్ రవిదాస్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులు వినోద్, కృష్ణ, నిరంజన్, బీజేపీ సీనియర్ నాయకులు జంతుక జానయ్య, నర్సింహా, శ్రీశైలం, లక్ష్మణ్, గోరటి నర్సింహా, శ్రీకాంత్ సింగ్, రాజు, శ్రీకాంత్, గణేశ్, మల్లేశ్, భరత్, ఆనంద్, శివ, కృష్ణ, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలో విద్యార్థుల ప్రతిభ

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 : నూతన ఆవిష్కరణలపై గురునానక్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చడం అభినందనీయమని విద్యాసంస్థల వైస్‌చైర్మన్ గగన్‌దీప్‌సింగ్ కోహ్లి అన్నారు. కోయంబత్తూర్‌లో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు కారి మోటార్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఈ సదస్సులో తెలంగాణ తరపున తమ ప్రతిభను చూపి మొదటిస్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ గైరెక్టర్ హెచ్ఎస్ సైనీ, ప్రిన్సిపాల్ శ్రీనాథ్‌రెడ్డి, డైరెక్టర్ వెంకట్‌రావు, జాయింట్ డైరెక్టర్ పార్థసారథి, డీఎస్ ఆర్ సంజీవ్ శ్రీవాస్తవ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

గురునానక్ కళాశాల విద్యార్థులు ఆవిష్కరించిన కారి మోటార్ స్పోర్ట్ స్తో కళాశాల వైస్‌చైర్మన్ కోహ్లి

PUBLIC NOTICE

Known to all the people that my Client Miss. HANIYA FATIMA, D/o. Mohammed Ameer Uddin, intending to purchase the property i.e. OPEN Plot No.1057 admeasuring 145 Sq. yards in Sy.No.31 situated at "PEACE CITY VI" GARVIPALLY VILLAGE, TALAKONDAPALLY MANDAL, Mahabubnagar District, from Mr. ABDUL ASGER, S/o Abdul Afsar, who is acquired the same through Regd. Sale Deed vide Doct. No.71/2012, Dated 3-1-2012 Regd. at S.R.O, Kalwakurthy. If any person & persons are having any right, claim or title over the said property they may hereby advised to contact the under signed together with relevant documentary evidence within (5) five days from the date of publication of this notice. Otherwise after the specified period if there are no claims in respect of the said property my Client will complete the sale transaction and get the said property registered in her name and thereafter no claims what so ever will be entertained.

Mrs. KESHEPALLY JHANSI RANI B.Sc., LL.B.,
Advocate, Off: H.No.17-2-258/5/□/1
Police station Road, Madannapet, Hyderabad - 500 059
Cell: 9391651643, 9505772351

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ దెండి ఆగ్రో ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (M/s. స్నేహ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్), కొండాపూర్, హైదరాబాద్-500084 వారు రంగారెడ్డి జిల్లా, దోమ మండలం, పాలేచెల్ల గ్రామం మరియు జి.పి. వద్ద గల సర్వే నం. 170/ఆ1 & 170/ఆ2లోని ఎ. 2.38 గుంటల వ్యవసాయ భూమి యొక్క 08.02.2010న ఎగ్జిక్యూట్ చేయబడిన నం. 248/2010, SRO-పరిగి గల ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంటును 20.01.2024న ఐనాపూర్ ఫార్మ్స్ నుండి పాలేచెల్ల ఫార్మ్స్‌కు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పోగొట్టుకున్నారు మరియు ఎంత వెదికినా అది దొరకలేదు.

ఎవరైనా వ్యక్తి ఏదైనా అభ్యంతరం/టైటిల్/క్లెయిమ్/ ప్రయోజనం కలిగి ఉంటే వారు వ్రాతపూర్వక అభ్యంతరాలతో ఏడు రోజులలోగా దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. ఎటువంటి అభ్యంతరాలు అందని పక్షంలో, నా క్లయింటు సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ యొక్క ధృవీకరణ కాపీ పొందుటకు అవసరమైన లాంఛనాలు మరియు ఒరిజినల్ డాక్యుమెంటు స్థానంలో FIR కాపీ & ఈ బహిరంగ ప్రకటన యొక్క కాపీతో ముందుకు సాగుతారు. ఆ తర్వాత ఏవైనా క్లెయిమ్‌లు/అభ్యంతరాలు/ ప్రయోజనం/ టైటిల్ పరిశీలించబడవు.

దేవకర్.పి. న్యాయవాది
ప్లాట్ నం. 180/పి, త్రిమూర్తి కాలనీ, రోడ్ నం.4, మహేంద్